క్లుప్తంగా

మదర్ డెయిరీ డైరెక్టర్‌గా లక్ష్మీనర్సింహారెడ్డి హ్యాట్రిక్



మోత్కూరు : మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన పాల సొసైటీ చైర్మన్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి మదర్ డెయిరీ డైరెక్టర్‌గా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఉచిత వైద్యశిబిరం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శనివారం శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంధ్య మల్టీస్పెషాలిటీ, డెంటల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య శిబిరంలో డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ సుధీర్‌రెడ్డి సుమారు 500 మంది రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, శివాజీ యువజన మండలి అధ్యక్షుడు మజ్జిగ నరేష్ పాల్గొన్నారు.

బీబీనగర్ చెరువు కట్టకు లీకేజీ

● అప్రమత్తమైన అధికారులు



చెరువు కట్ట వద్ద మట్టి పోయిస్తున్న ఇరిగేషన్ అధికారులు

బీబీనగర్: మండల కేంద్రంలోని పెద్ద చెరువులో వరద నీటి మట్టం పెరిగిపోవడంతో చెరువు అలుగు వద్ద కట్టకు లీకేజీ ఏర్పడింది. దీంతో కట్ట తెగే ప్రమాదం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం ఇరిగేషన్ ఈఈ కుర్షిద్, డీఈ వెంకటస్వామి, ఇతర అధికారులు కట్ట పరిస్థితిని గమనించి వెంటనే 30టిప్పర్లకు పైగా మట్టిని పోయించి కట్టను పటిష్టం చేయించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

యాదగిరిగుట్ట రూరల్: లాడ్జి యజమానులు నిబంధలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ హెచ్చరించారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జి యజమానులకు నోటీసులు అందజేశారు. లాడ్జీల్లో సీసీ కెమారాలు తప్పనిసరి ఉండాలని, మైనర్లకు రూమ్ ఇస్తే పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి రోజు లాడ్జీలకు వచ్చే వారి వివరాలు పోలీసులకు తెలపాలని సూచించారు.

మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కల్లూరి ప్రభాకర్‌రెడ్డి

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపురం గ్రామంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి తమ సొంత ఖర్చుతో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు శనివారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ శ్యామ్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, అంజిరెడ్డి, కొడపాక వెంకట్ పాపయ్య, నార నరసింహులు, పల్లెపాటి అనిల్ పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

బొమ్మలరామారం: గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని భువనగిరి సీడీపీఓ శైలజ అన్నారు. బొమ్మలరామారం మండలంలోని తిర్మలగిరి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ అన్వర్నిస్తా, అంగన్‌వాడీ టీచర్ ఉమ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

రాజాపేట : అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అనిల్ కుమార్ శనివారం తెలిపారు. రాజాపేట పోలీస్ సిబ్బంది రాత్రివేళ విధులు నిర్వహిస్తుండగా రాజాపేట మండలంలోని రఘునాథపురం శివారులోగల వాగు నుంచి రెండు ట్రాక్టర్లపై ఇసుక నింపుతున్నట్లు గమనించారు. దగ్గరకు వెళ్లి చూడగా మరో ఆరు ట్రాక్టర్లు ఇసుక నింపడానికి సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా వాగు నుంచి ఇసుక తరలిస్తుండడంతో ట్రాక్టర్లను రాజాపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ట్రాక్టర్లు యాదగిరిగుట్ట మండలంలోని ధర్మారెడ్డిగూడేనికి చెందినవిగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



ఆత్మకూరు(ఎం): కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు



ఆలేరు : బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు



వలిగొండ : ఎంపీడీఓ కార్యాలయంలో..



రామన్నపేట: నివాళులర్పిస్తున్న నాయకులు



బీబీనగర్: మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..



భూదాన్‌పోచంపల్లి: లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చేనేత నాయకులు



భువనగిరిటౌన్ : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్: స్థానిక చిన్నకొండూర్ చౌరస్తాలోని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద..

భగత్ సింగ్‌కు భారత రత్న ప్రకటించాలి

చౌటుప్పల్ రూరల్: దేశ స్వాతంత్ర్యం కోసం ఉరి కంబాలెక్కిన భగత్‌సింగ్‌కు భారత రత్న ప్రకటించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో శనివారం భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బోదాసు నరేష్, నాయకులు బోదాసు వెంకటేష్, పల్లె శివకుమార్, పాలమాకుల రాకేష్, వనం విజయ్‌కుమార్, సైదులు, సాయికుమార్, రాజు, రుద్రగోని మధు పాల్గొన్నారు.

భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

వలిగొండ : భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్ అన్నారు. శనివారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేముల నాగరాజు, ధ్యానబోయిన యాదగిరి, అనగంటి గణేష్, తుర్కపల్లి సాయి, బుగ్గ ఉదయ్, సాయి, బోనగిరి సాయి, నరేష్, ఉదయ్, అఖిల పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్: జైకేసారంలో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం

గుండాల : బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గద్వాల ఉపేందర్ అన్నారు. శనివారం గుండాల మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జీఓ 9 విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయంతో బీసీలకు అధిక మొత్తంలో పదవులు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

భువనగిరి: పట్టణంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శనివారం స్థానిక ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ రమేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ సోమ్ చంద్, ప్రిన్సిపాల్ మదిర మల్లేశం, అధ్యాపకులు రవికుమార్, జోసెఫ్, శ్రీనివాస్, మల్లేశం, స్వామి, పాష పాల్గొన్నారు.

● దుర్గామాతకు పూజలు



చౌటుప్పల్ : హనుమాన్‌నగర్ కాలనీలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



రామన్నపేట: సూరారం గ్రామంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న భక్తులు



మోత్కూరు : ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన చండీ హోమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

కార్మికుల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యం

చౌటుప్పల్ : కార్మికుల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత ఇస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. మార్కెట్‌లో పనిచేసే హమాలీలు, దడువాయిలు, చాట కార్మికులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు ఎండి.గౌస్‌ఖాన్, చిమ్ముల వెంకట్‌రెడ్డి, సుర్వి వెంకటేష్ పాల్గొన్నారు.

చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్మికుల రూ.40కోట్ల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేసి తీరుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని చేనేత డై హౌజ్‌లో నిర్వహించిన పోచంపల్లి చేనేత సహకార సంఘం 69వ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే త్రిఫ్ట్ పథకం నిధులను మంజూరు చేశామని గుర్తు చేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. చేనేత సమస్యలను మంత్రితో పాటు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. అంతకుముందు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సంఘంలోని 186 మంది సభ్యత్వాలను వారి కుటుంబసభ్యుల పేర మార్పునకు సభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర చేనేత నాయకులు తడక వెంకటేశం, సీత శ్రీరాములు, బడుగు దానయ్య, పిల్లలమర్రి శ్రీనివాస్, భారత లవకుమార్, తడక రమేష్, సీత సత్యనారాయణ, చేనేత సహకారసంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నగేష్ - అనిత దంపతులకు పట్టు వస్త్రాలు, మేక అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెపహాడ్‌లో పందుల నగేష్-అనితకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో శనివారం గృహప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం అగ్రగామిగా ఉందని తెలిపారు. హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకుని మొట్టమొదట గృహప్రవేశం చేసే లబ్ధిదారులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేకతోపాటు నూతన పట్టు వస్త్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్‌లు జన్నాయకోడె నగేష్, సుబ్బూరు వెంకటేశ్వర్లు, నాయకులు ముద్దసాని సిద్దులు, మామిడి మోహన్‌రెడ్డి, బత్తిని ఉప్పలయ్య, నాగం లక్ష్మారెడ్డి, కానుకుంట్ల యాదగిరి, తొండల అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

● బతుకమ్మ ఉత్సవాలు



భువనగిరి: పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



రామన్నపేట: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలు



గుండాల: బతుకమ్మలను తీసుకువస్తున్న మహిళలు

భువనగిరి ఖిలా వద్ద పర్యాటక దినోత్సవం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

భువనగిరి: భువనగిరి ఖిలా వద్ద శనివారం జిల్లా యువజనక్రీడలు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి ధనుంజనేయులు, రోటరీ క్లబ్ సభ్యులు దిడ్డి బాలాజీ, సినిమా డ్యాన్స్ కొరియోగ్రాఫర్ కపిల్, హెరిటేజ్ కమిటీ సభ్యులు అంజయ్య, పాండురంగం, యాదయ్య, పర్వేజ్, కృష్ణ, రాధా, రమేష్‌రాజ్, భరత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

టపాసులు సీజ్

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్న టపాసులను సీజ్ చేసినట్లు సీఐ భాస్కర్ శనివారం తెలిపారు. మల్లాపురం, మాసాయిపేట గ్రామాల్లోని కిరాణం షాపుల్లో తనిఖీలు చేయగా.. మల్లాపురంలో రంగ చంద్రమూర్తి, మాసాయిపేటలోని గుండు శ్రీనివాస్ లైసెన్స్‌లు లేకుండా ఫైర్ క్రాకర్స్‌ను అమ్ముతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. క్రాకర్స్‌ను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఎంపీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

భువనగిరి: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి భువనగిరి మండలానికి చెందిన ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల జాబితా ప్రకటించారు.

సర్పంచ్ స్థానాలు..

అనాజీపురం- ఎస్టీ జనరల్, పచ్చర్లబోడు తండా - ఎస్టీ మహిళ, అనంతారం - ఎస్సీ మహిళ, చీమలకొండూరు - ఎస్సీ జనరల్, గంగసానిపల్లి - ఎస్సీ మహిళ, కూనూరు- ఎస్సీ జనరల్, ముస్త్యాపల్లి - ఎస్సీ మహిళ, తుక్కాపురం - ఎస్సీ జనరల్, బండసోమారం - బీసీ జనరల్, బొల్లేపల్లి - బీసీ మహిళ, చందుపట్ల- బీసీ మహిళ, గౌస్‌నగర్ - బీసీ జనరల్, హన్మాపురం- బీసీ మహిళ, మన్నెవారిపంపు- బీసీ మహిళ, నాగిరెడ్డిపల్లి- బీసీ జనరల్, నమాత్‌పల్లి- బీసీ జనరల్, నందనం -బీసీ మహిళ, పెంచికల్‌పహాడ్ - బీసీ జనరల్, సూరేపల్లి -బీసీ మహిళ, వీరవెల్లి - బీసీ జనరల్, వడపర్తి- బీసీ మహిళ, ఎర్రంబెల్లి -బీసీ జనరల్, ఆకుతోటబావి తండా- జనరల్, బాలంపలి- జనరల్, బస్వాపురం- జనరల్, బీఎన్‌తిమ్మాపురం-జనరల్, జమ్మాపురం -జనరల్, కేసారం -జనరల్ మహిళ, ముత్తిరెడ్డిగూడెం -జనరల్ మహిళ, రామచంద్రాపురం-జనరల్ మహిళ, రెడ్డినాయక్‌తండా -జనరల్ మహిళ, సిరివేణికుంట-జనరల్, తాజ్‌పూర్-జనరల్ మహిళ, వడాయిగూడెం-జనరల్ మహిళకు కేటాయించారు.

ఎంపీటీసీలు ఇలా:

అనాజీపురం-ఎస్టీ జనరల్, తుక్కాపురం-ఎస్సీ మహిళ), నందనం-ఎస్సీ జనరల్, కూనూరు -బీసీ జనరల్, వీరవెల్లి-బీసీ జనరల్, అనంతారం -బీసీ మహిళ, చందుపట్ల -బీసీ మహిళ, హన్మాపురం-బీసీ మహిళా, బొల్లేపల్లి-బీసీ జనరల్, ముత్తిరెడ్డిగూడెం-జనరల్ మహిళ, బస్వాపురం -జనరల్, బీఎన్ తిమ్మాపురం-జనరల్, పచ్చర్లబోడుతండా -జనరల్ మహిళగా ప్రకటించారు.

రామన్నపేటలో..

రామన్నపేట: బి.తుర్కపల్లి సర్పంచ్ స్థానం (జనరల్ మహిళ), బాచుప్పల-ఎస్సీ జనరల్, బోగారం -జనరల్, దుబ్బాక-ఎస్సీ జనరల్, ఎన్నారం-జనరల్ మహిళ, ఇంద్రపాలనగరం-బీసీ జనరల్, ఇస్కిళ్ల-బీసీ మహిళ, జనంపల్లి... జనరల్ మహిళ, కక్కిరేణి-బీసీ మహిళ, కొమ్మాయిగూడెం-జనరల్, కొత్తగూడెం-జనరల్ మహిళ, కుంకుడుపాముల -బీసీ మహిళ, లక్ష్మాపురం-బీసీ మహిళ, మునిపంపుల-బీసీ జనరల్, నీర్నెముల-బీసీ జనరల్, నిధానపల్లి-ఎస్సీ మహిళ, పల్లివాడ-బీసీ జనరల్, రామన్నపేట-జనరల్, సర్నేనిగూడెం-బీసీ జనరల్, శోభనాద్రిపురం-ఎస్సీ మహిళ, సిరిపురం-జనరల్, సూరారం-ఎస్సీ జనరల్, ఉత్తటూరు- జనరల్, వెల్లంకి- బీసీ మహిళకు కేటాయించారు.

ఎంపీటీసీ స్థానాలు ఇలా..

బి.తుర్కపల్లి-ఎస్సీ జనరల్, బోగారం-బీసీ జనరల్, దుబ్బాక- ఎస్సీ జనరల్, ఇంద్రపాలనగరం -జనరల్, జనంపల్లి-ఎస్సీ మహిళ, కక్కిరేణి-బీసీ జనరల్, మునిపంపుల-జనరల్, నీర్నెముల-బీసీ మహిళ, రామన్నపేట 1-జనరల్ మహిళ, రామన్నపేట 2-బీసీ మహిళ, రామన్నపేట 3-జనరల్, సిరిపురం-జనరల్ మహిళ, వెల్లంకి 1-బీసీ జనరల్, వెల్లంకి 2-బీసీ మహిళ,ఎన్నారం-జనరల్ మహిళకు కేటాయించారు.

భూదాన్‌పోచంపల్లి: భూదాన్‌పోచంపల్లి మండలంలో 10 ఎంపీటీసీ రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. దేశ్‌ముఖి (జనరల్), పిలాయిపల్లి (ఎస్సీ మహిళ), పెద్దగూడెం (బీసీ మహిళ), జూలూరు (బీసీ జనరల్), పెద్దరావులపల్లి (జనరల్ మహిళ), ఇంద్రియాల (జనరల్ మహిళ), శివారెడ్డిగూడెం (జనరల్), భీమనపల్లి (బీసీ మహిళ), జిబ్లక్‌పల్లి (ఎస్సీ జనరల్), వంకమామిడి (బీసీ జనరల్) కేటాయించారు.

ఎస్సీకి మోత్కూరు ఎంపీపీ, జెడ్పీటీసీ

మోత్కూరు: మోత్కూరు మండల ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఎస్సీ (జనరల్)గా ప్రకటించారు. దాచారం ఎంపీటీసీ-బీసీ మహిళ, పొడిచేడు-ఎస్సీ జనరల్, ముశిపట్ల-జనరల్, దత్తప్పగూడెం-జనరల్ మహిళ, పాటిమట్ల-బీసీ జనరల్ (నూతన ఎంపీటీసీ స్థానం) రిజర్వేషన్లను ఖరారు చేశారు.

పంచాయతీల రిజర్వేషన్లు ఇలా..

పనకబండ-ఎస్సీ మహిళ, ముశిపట్ల-బీసీ మహిళ, రాగిబావి-జనరల్ మహిళ, పాలడుగు-జనరల్ మహిళ, దత్తప్పగూడెం-జనరల్, అనాజిపురం-బీసీ మహిళ, పొడిచేడు-ఎస్సీ జనరల్, దాచారం-బీసీ జనరల్, సదర్శాపురం-బీసీ జనరల్, పాటిమట్ల-జనరల్‌గా ప్రకటించారు.

వలిగొండ: వలిగొండ జెడ్పీటీసీ స్థానం- బీసీ జనరల్, ఎంపీపీ జనరల్ మహిళకు కేటాయించారు.అదేవిధంగా వలిగొండ ఎంపీటీసీ 1- జనరల్ మహిళ, వలిగొండ 2 - జనరల్, వలిగొండ 3 - బీసీ జనరల్, నాతాళ్లగూడెం - జనరల్, గోకారం - జనరల్ మహిళ, గొల్నెపల్లి- బీసీ జనరల్, సంగెం- ఎస్సీ జనరల్, ప్రొద్దటూరు - బీసీ మహిళ, పహిల్వాన్‌పురం - జనరల్, రెడ్లరేపాక - బీసీ మహిళ, పులిగిల్ల - జనరల్ మహిళ, ఎం తుర్కపల్లి - బీసీ మహిళ, వెల్వర్తి - బీసీ జనరల్, చిత్తాపురం - ఎస్సీ జనరల్, ఆరూర్ - జనరల్, వేములకొండ - ఎస్సీ మహిళ, దుప్పెల్లి - బీసీ జనరల్‌గా ప్రకటించారు.

సర్పంచ్ రిజర్వేషన్లు ఇలా..

అక్కంపల్లి- జనరల్, ఆరూర్ - ఎస్సీ జనరల్, చిత్తాపురం ఎస్సీ - మహిళ, దాసిరెడ్డిగూడెం - ఎస్సీ జనరల్, దుప్పెల్లి - జనరల్, ఏదుళ్లగూడెం - బీసీ జనరల్, గోకారం - జనరల్, గొల్నెపల్లి- బీసీ మహిళ, గోపరాజుపల్లి- ఎస్సీ జనరల్, గురునాథపెల్లి - బీసీ జనరల్, జాలుకాల్వ - బీసీ మహిళ, జంగారెడ్డిపల్లి - జనరల్, కాంచనపల్లి - జనరల్, కూర్చిపెల్లి - బీసీ జనరల్, లింగరాజుపల్లి- జనరల్, లోతుకుంట - జనరల్, ఎం తుర్కపల్లి - బీసీ జనరల్, మాందాపురం - బీసీ మహిళ, మొగిలిపాక - బీసీ జనరల్, ముద్దాపురం - జనరల్ మహిళ, నాగారం - బీసీ జనరల్, నరసాయగూడెం - జనరల్ మహిళ, నరసాపురం - బీసీ మహిళ, నాతాళ్లగూడెం - జనరల్ మహిళ, నెమిలకాల్వ - ఎస్సీ మహిళ, పహిల్వాన్ పురం - బీసీ మహిళ, ప్రొద్దటూరు - ఎస్సీ జనరల్, పులిగిల్ల - ఎస్సీ మహిళా, రెడ్లరేపాక - బీసీ జనరల్, సంగెం- బీసీ మహిళ, సుంకిశాల - జనరల్ మహిళ, టేకుల సోమారం - బీసీ మహిళ, వలిగొండ - జనరల్, వర్కట్‌పల్లి- బీసీ మహిళ, వెల్వర్తి - జనరల్ మహిళ, వేములకొండ - బీసీ జనరల్, వెంకటాపురం - జనరల్ మహిళను ఖరారు చేశారు.

సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం మండలంలోని 31 గ్రామా పంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ ఇలా ఉన్నాయి: అల్లందేవిచెర్వు-బీసీ మహిళ, బోటిమీదితండా- ఎస్టీ మహిళ, చిల్లాపురం- ఎస్సీ జనరల్, చిమిర్యాల- బీసీ జనరల్, డాకుతండా- ఎస్టీ జనరల్, గుడిమల్కాపురం - బీసీ జనరల్, గంగమూలతండా -ఎస్టీ జనరల్, గుజ్జ - ఎస్సీ మహిళ, జనగాం -బీసీ జనరల్, కడపగండితండా -ఎస్టీ జననరల్, కడిలబావితండా -జనరల్ మహిళ, కంకణాగూడెం -బీసీ జనరల్, కొర్ర తండా -ఎస్టీ మహిళ, కొత్తగూడెం -బీసీ జనరల్, కోతులపురం -ఎస్సీ మహిళ, లచ్చమాగూడెం -జనరల్, లింగవారిగూడెం -బీసీ మహిళ, మల్లారెడ్డిగూడెం -జనరల్, మర్రిబావితండా -ఎస్టీ జనరల్, మహ్మదాబాద్ -ఎస్సీ జనరల్, సంస్థాన్ నారాయణపురం -బీసీ మహిళ, పల్లగట్టుతండా -ఎస్టీ జనరల్, పోర్లగడ్డతతండా-జనరల్, పుట్టపాక -జనరల్ మహిళ, రాచకొండ -ఎస్టీ మహిళ, రాధనగర్‌తండా -ఎస్టీ మహిళ, సర్వేల్ -బీసీ మహిళ తుంబావితండా -ఎస్టీ జనరల్, వావిళ్ళపల్లి-జనరల్ మహిళ, వెంకబావితండా -ఎస్టీ మహిళ, వాచ్యాతండా -ఎస్టీ మహిళకు ప్రకటించారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని 21 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. దేశ్‌ముఖి- జనరల్), పిలాయిపల్లి - ఎస్సీ మహిళ), జగత్‌పల్లి -బీసీ జనరల్, పెద్దగూడెం -బీసీ మహిళ, జూలూరు -బీసీ జనరల్, కప్రాయిపల్లి -జనరల్ మహిళ, పెద్దరావులపల్లి -జనరల్, గౌస్‌కొండ -బీసీ జనరల్, రామలింగంపల్లి -బీసీ మహిళ, ఇంద్రియాల -ఎస్టీ జనరల్, శివారెడ్డిగూడెం -జనరల్, భీమనపల్లి -బీసీ మహిళ, కనుముకుల -ఎస్సీ జనరల్, దంతూర్ -జనరల్ మహిళ, వంకమామిడి -ఎస్సీ మహిళ, ధర్మారెడ్డిపల్లి -బీసీ మహిళ, జిబ్లక్‌పల్లి -జనరల్ మహిళ, దోతిగూడెం-బీసీ జనరల్, అంతమ్మగూడెం -జనరల్, జలాల్‌పురం -ఎస్సీ జనరల్, మెహర్‌నగర్ -బీసీ జనరల్‌గా ఖరారయ్యాయి.

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ ఎంపీపీ స్థానం - బీసీ మహిళ, జెడ్పీటీసీ - బీసీ మహిళకు కేటాయించారు. అదేవిధంగా తుఫ్రాన్ పేట ఎంపీటీసీ స్థానం - బీసీ మహిళకు, దండుమల్కాపురం - బీసీ జనరల్, కొయ్యలగూడెం - జనరల్, దేవలమ్మనాగారం - ఎస్సీ జనరల్, పీపల్ పహాడ్- జనరల్, ఆరెగూడెం - బీసీ జనరల్, పంతంగి - బీసీ జనరల్, ఎస్.లింగోటం - జనరల్ మహిళ, జైకేసారం - జనరల్ మహిళ, నేలపట్ల - జనరల్, చిన్నకొండూర్ - ఎస్సీ మహిళ, పెద్దకొండూర్ - బీసీ మహిళకు కేటాయించారు.

పంచాయతీల రిజర్వేషన్లు ఇలా..

గుండ్లబావి- బీసీ జనరల్, ఆరెగూడెం- బీసీ మహిళ, కాట్రేవు- ఎస్సీ మహిళ, పంతంగి ఎస్సీ మహిళ, అంకిరెడ్డిగూడెం- జనరల్, ఎస్.లింగోటం- జనరల్, జైకేసారం- జనరల్ మహిళ, నేలపట్ల- జనరల్ మహిళ, కుంట్లగూడెం- జనరల్, పెద్దకొండూర్-బీసీ మహిళ, చిన్నకొండూర్ - బీసీ జనరల్, మసీదుగూడెం- జనరల్, ధర్మాజీగూడెం- ఎస్సీ జనరల్, కొయ్యలగూడెం - జనరల్ మహిళ, పీపల్‌పహాడ్- బీసీ జనరల్, డి.నాగారం- బీసీ మహిళ, చింతలగూడెం- జనరల్, దామెర- ఎస్సీ జనరల్, దండుమల్కాపురం - బీసీ మహిళ, తుఫ్రాన్‌పేట- జనరల్ మహిళ, ఎల్లగిరి- బీసీ జనరల్, ఎల్లంబావి- జనరల్ మహిళ, కైతాపురం- బీసీ మహిళ, అల్లాపురం- బీసీ జనరల్, మందోళ్లగూడెం- బీసీ జనరల్, ఎనగంటి తండా- ఎస్టీ జనరల్‌కు కేటాయించారు.